GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 26-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క




2 లో



2 లో

# నగరం గజ.. గజ!

### శేరిలింగపల్లిలో 9.8 డిగ్రీలు

### నగరాన్ని వదలని చలి

### దగ్గు, జలుబుతో అనారోగ్యం

### బారిన పడుతున్న నగరవాసులు

పలు ప్రాంతాల్లో చలి తీవ్రత కొనసాగుతోంది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలంలోని గిన్నెధరిలో గురువారం 6.9 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. సిర్పూర్(యు)లో 7, కెరమెరిలో 8.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇటు హైదరాబాద్ నగర వాసులు చలితో గజ.. గజలాడుతున్నారు. తెల్లవారు జామున ప్రధాన రహదారులను మంచు కప్పేయడంతో వాహనదారుల ప్రయాణాలు ప్రమాదకరంగా మారుతున్నాయి. గురువారం తెల్లవారు జామున



## ఉపసర్పంచ్‌లకు చెక్ పవర్ రద్దు కాలేదు

**తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు**

**బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడే లహుకుమార్ స్పష్టం**



**ఆసిఫాబాద్** ఉపసర్పంచ్‌లకు చెక్ పవర్ రద్దు చేశారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ఇలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు, ఖమన్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ లోబడే లహుకుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు చెందిన సుమారు 4,700 మందికి పైచిలుకు సర్పంచులు విజయం సాధించారని, మిగిలిన 7,000కుపైగా గ్రామ పంచాయతీల్లో మెజార్టీగా సుమారు 80 శాతం మంది బీసీలే ఉపసర్పంచులుగా ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో కొందరు ఉద్దేశపూర్వకంగా ఉపసర్పంచ్‌ల అధికారాలను తగ్గించారంటూ తప్పుడు లీకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఉపసర్పంచ్‌లకు చెక్ పవర్ తొలగించలేదని స్పష్టంగా పేర్కొంటూ, కొత్తగా ఏర్పడిన పంచాయతీలు, మండలాల్లో 15వ ఆర్థిక సంఘం నిధుల నిర్వహణ కోసం ప్రత్యేక అకౌంట్లు ఓపెన్ చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వివరించారు. ఆయా అకౌంట్ల నుంచి పేమెంట్లు పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో, సర్పంచ్, ఎంపీపీ డిజిటల్ సంతకాలతో జరుగుతాయని తెలిపారు. అయితే, కొంతమంది అధికారులు మరియు కొన్ని మీడియా గ్రూపులలో ఉపసర్పంచ్‌లకు చెక్ పవర్ రద్దయిందన్న విధంగా తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆరోపించారు.

# రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

**కొత్తగూడ(క్రైమ్ మిర్రర్):** కొత్తగూడ మండలంలో మంత్రి సీతక్క పర్యటించారు.క్రిస్మస్ సందర్భంగా సరసనపల్లి లో నూతన చర్చి భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మంత్రి సీతక్క అనంతరం కేక్ కట్ చేసి చిన్నారులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రిస్మస్ పండుగను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ మరియు కరుణ యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ మరియు క్షమాగుణం మానవాళికి ఆదర్శమని ఈ క్రిస్మస్ పర్వదినం రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతి ఇల్లూ శాంతి సౌభాగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం గంగా-జమునా తెహజీబ్‌కు నిలయమని, అన్ని మతాల పండుగలను అందరం కలిసి మెలిసి జరుపుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. అనంతరం రేణ్యాతండాలో గ్రామపంచాయతీకి నూతన భవన నిర్మాణానికి 20 లక్షలు నిధులు మంజూరు తో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కుంజ సూర్య కుసుమంజలి కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ విజయ రూప్సింగ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి యాదవ్, జిల్లా యూత్ నాయకులు నోముల ప్రశాంత్ యాదవ్, వల్లపు రంజిత్, అధికార ప్రతినిధి ఈర్ప రాజేశ్వర్.బుర్కా మల్లయ్య ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ పండగ వేడుకలు

**బయ్యారం మండల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్**

**జగ్గు తండా సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ**



**బయ్యారం (క్రైమ్ మిర్రర్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం మేజర్ గ్రామపంచాయతీ నందు రైతు వేదికలో జరిగిన జీజస్ హెూమ్ పర్షియన్ మినిస్ట్రీస్ క్రీస్తు మహెూత్సవం లో క్రిస్మస్ పండగ వేడుకల అగస్టీన్ చర్చి పాస్టర్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బయ్యారం ఎస్సై తిరుపతి పాల్గొనగా. జగ్గు తండా పంచాయతీ ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమ్మిశెట్టి రామదాసు,సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ తుడు%శీ% వీరభద్ర%శీ% , అనురాధ బయ్యారం ఐదో వార్డ్ మెంబర్ కత్తి రమేష్ రాజా, జగ్గు తండ పంచాయతీ వార్డు మెంబర్లు సావిత్రి , యాకేష్, పావని , దుర్గారావు , కాంగ్రెస్ యువజన నాయకులు నాగేంద్ర చారి , సునీల్, అనిల్ , ఆర్మీ రిటైర్డ్ ఎంప్లాయ్ సతీష్ పాల్గొని ప్రపంచ క్రిస్టియన్ సోదరులకు సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది ప్రపంచానికి ఏసుక్రీస్తు తెలియపరిచిన శాంతి ప్రేమ కరుణ దయ విషయాలన్నీ కూడా ప్రజలకు తెలియపరచాలని వివరించారు బయ్యారం మండల కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు నందిపాటి భవాని అంబేద్కర్ యువజన సంఘంద హెచ్ రమేష్, సోమరపు రవి , నెమలి రఘు, కందిపాటి నాగరాజు , కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# చలి పంజా

జనగామ: ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో చలి తీవ్రత పెరిగింది. మునుపెన్నడూ లేనివిధంగా రోజురోజుకూ కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీనికి తోడు ఈదురు గాలులు వీస్తుండడంతో ప్రజ లు గజగజ వణికిపోతున్నారు. రాత్రిపూట మాత్రమే కాకుండా పగలంతా చలిగానే ఉండడంతో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వారం రోజులుగా చలి తీవ్రత పెరగడంతో ఉపశమనం పొందేందుకు జనం నెగడ్లు ఏర్పాటు చేసుకొని చలిమంటలు కాగుతున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని అధికారులు, వాతావరణంలో మార్పులు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలు ఇంటికే పరిమితమవుతున్నారు. రైతులు, కూలీలు సైతం చలి తీవ్రతకు జంకుతున్నారు. చలి నుంచి రక్షణ పొందేందుకు ఉన్ని దుస్తులు, స్వెట్టర్లు, మంకీ క్యాపులు ధరిస్తున్నారు. కాగా, ఈదురు గాలులు, చలి ప్రభావం పంటలపై సైతం ఉంటుందని, దిగుబడులు తగ్గే అవకాశముందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. డిసెంబర్ మొదటి వారం నుంచే చలి ప్రారంభం కాగా డిసెంబర్ రెండో వారంలోనే తీవ్రత అధికమైంది. ఉదయం, రాత్రి, వేకువజామున దట్టమైన పొగ మంచు కమ్ముకుంటున్నది. వారం నుంచి గరిష్ఠ ఉష్ణోగ్రతలు 28-25 మధ్య.. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 12నుంచి 10 మధ్య నమోదవుతూ ఆందోళన కలిగిస్తున్నాయి. ఎముకలు కొరికే చలితో పాలు, కూరగాయ ల వ్యాపారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇక తెల్లవారుజామున ప్రయాణం చేసే వారు పొగ మంచు కారణంగా దారులు కనబడక అవస్థలు పడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో లైట్లు వేసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఏజెన్సీ గ్రామాల్లో పరిస్థితి దారుణంగా తయారైంది. చలి తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు రక్షణ చర్యలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. రాత్రి పూట ఇంట్లో ఉన్న సమయంలోనూ మందపు దుస్తులు వాడాలని, సాయంత్రం ఆరు లోపే పనులు పూర్తి చేసుకోవాలని తెలుపుతున్నారు. అనంతరం బయటికివెళ్లాల్సి వస్తే శరీరం పూర్తిగా కప్పి ఉంచేలా దుస్తులు కప్పుకోవాలని చెబుతున్నారు. ద్విచక్ర వాహనదారులు స్వెట్టర్లు, జర్కిన్లు, గ్లౌస్‌లు, బూట్లు ధరించాలని పేర్కొంటున్నారు. తిండి విషయంలోనూ జాగ్రత్తలు తప్పని సరని సూచిస్తున్నారు. చలికాలంలో ఆహారం త్వరగా జీర్ణం కాదని, సులువుగా అరిగే పదార్థాలు తీసుకోవాలని చెబుతున్నారు.




# కేరళలోని కొచ్చిన్‌లో కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ బోర్డు సమావేశం

**2025-26 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటు 7.6 శాతం నుంఛి 7.7 శాతానికి పెంపు**

**మంచిర్యాల,(క్రైమ్ మిర్రర్):** ఽరళలోని కొచ్చిన్‌లో 185వ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ బోర్డు సమావేశంను నిర్వహించారు . ఈ సమావేశానికి కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్) చైర్మన్ మరియు బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ అధ్యక్షత వహించారు .ఈ వివరాలను సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబికేఎంఎస్ %-%బిఎంఎస్) ట్రస్టీ సభ్యుడు కె లక్ష్మ రెడ్డి తెలిపారు . కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన 185వ సిఎంపిఎఫ్ బోర్డు సమావేశంలో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలు మరియు చర్చలు చాల జరిగాయి . ఈ సమావేశంలో బొగ్గు కార్మికులకు సంబంధించిన సిఎంపిఎఫ్ సమస్యలను చర్చించి అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటును మునుపటి వడ్డీ రేటు 7.6 నుంఛి 7.7 శాతానికి పెంచారు. బిఎంఎస్ సూచన మేరకు, సిఎంపిఎఫ్ యొక్క అన్ని ప్రాంతీయ కార్యాలయాలను పునర్నిర్మించాలని నిర్ణయించారు. మొదటిసారిగా, బిఎంఎస్ కు చెందిన ట్రస్టీ సభ్యుడు ఆశిష్ మూర్తిని పెట్టుబడి ఉపసంఘంలో చేర్చారు. కార్మిక సంస్థల నుంఛి ఇద్దరు ప్రతినిధులు పెట్టుబడి ఉప కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తారు. బిఎంఎస్ ట్రస్టీ సభ్యుడు కె లక్ష్మ రెడ్డి మాట్లాడుతూ, బొగ్గు కంపెనీల మాదిరిగానే, వాణిజ్య మైనింగ్, క్యాప్టివ్ మైన్స్, ఎచ్ఓఈ, ఎండిఓ మోడల్ వంటి మైనింగ్ పనులలో పాల్గొన్న ప్రైవేట్ కాంట్రాక్టర్లు వంటి ఇతర ప్రైవేట్ సంస్థల నుంఛి టన్నుకు 20 రూపాయలను సెస్ విధించాలని సూచించారు. ఈ సూచనకు అందరూ సానుకూలంగా స్పందించి త్వరలో తగిన చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిఎంపిఎఫ్ ఆన్‌లైన్ వ్యవస్థను మరింత సరళంగా, సముచితంగా చేయడానికి, అన్ని కాంట్రాక్ట్ కార్మికులను సిఎంపిఎఫ్ సభ్యులుగా చేసే లక్ష్యంతో 15, జనవరి, 2026 కి ముందు సి %-%డాక్ , బొగ్గు నిర్వహణ మరియు సిఎంపిఎఫ్ అధికారుల ఉమ్మడి వర్క్‌షాప్ నిర్వహించాలని నిర్ణయించారు. ఎస్ఈసిఎల్ కంపెనీలోని బిశ్రాంపూర్, భట్గావ్ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉద్యోగుల సిఎంపిఎఫ్ ఖాతాలను జబల్పూర్ నుండి బిలాస్పూర్ ప్రాంతీయ కార్యాలయానికి బదిలీ చేయాలని బిఎంఎస్ నాయకులూ ఆ సంస్థను మరోసారి డిమాండ్ చేశారు . దీనిపై, వీలైనంత త్వరగా తగిన చర్య తీసుకుంటామని హామీ ఇవ్వబడింది. సిఎంపిఎఫ్ ప్రాంతీయ కార్యాలయాలలో పనిని క్రమబద్ధీకరించడానికి, బిఎంఎస్ సంస్థ ప్రాంతీయ కమిషనర్ యొక్క ప్రతినిధి అధికారాన్ని పెంచాలని సూచించింది, తద్వారా ప్రాంతీయ కమిషనర్ స్వయంగా జెం పోర్టల్ ద్వారా అవసరానికి అనుగుణంగా "డేటా ఎంట్రీ ఆపరేటర్, మల్టీ టాస్కింగ్ అసిస్టెంట్ మరియు హౌస్ కీపింగ్ స్టాఫ్" వంటి నియామకాలను ఎప్పటికప్పుడు చేయవచ్చు. దీనిపై కూడా సానుకూల చర్యకు హామీ ఇవ్వబడింది. 1,అక్టోబర్ ,2020 నుంఛి 30,జూన్ ,2021 మధ్య పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెన్షన్ గణనలో డియర్ నెస్ అలవెన్స్ (డి ఏ ) ఫ్రీజింగ్ సమస్యను తిరిగి పరిశీలించి పరిష్కరించాలని బిఎంఎస్ సంస్థ ఈ సందర్భంగా డిమాండ్ చేసింది. సిఎంపిఎఫ్ సంస్థలకు చెందిన అన్ని స్థిరాస్తుల వినియోగాన్ని నిర్ధారించాలని బిఎంఎస్ డిమాండ్ చేసింది. సవరించిన పెన్షన్ కేసులను త్వరలో పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 1971 కుటుంబ పెన్షన్ సభ్యులకు కూడా ఒక వెయ్యి రూపాయల కనీస పెన్షన్ ను ఇవ్వాలని బిఎంఎస్ సంస్థ డిమాండ్ చేయాగా , దీనిపై సమావేశ అధ్యక్షుడు స్పందించి ఈ విషయాన్ని దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# మనస్మృతి దహనం ఒక ఐక్యతకు నిదర్శనం : పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్

- మునుగోడులో మనుస్మృతి ప్రతుల దహనం
- ఒక కులం కోసం పోరాటం కాదు విలువలపై పోరాటం
- అణచివేతపై అంబేద్కర్ ఎక్కుపెట్టిన మేధోపరమైన విప్లవాస్త్రం
- మహారాష్ట్రలోని మహద్ పట్టణంలో వేలాది మంది అనుచరుల సాక్షిగా దహనం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ (డిసెంబర్ 25) :** వేళ ఏళ్లుగా అణచివేతకు గురవుతున్న వర్గాల ఆత్మగౌరవ ప్రత్యేక మనుస్మృతి దహనం అని మాలమహానాడు నాయకులు పెరుమాళ్ల ప్రమోద్ కుమార్, బొల్లు సైదులు అన్నారు..మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మనుస్మృతి ప్రతులను మాలమహానాడు ఆధ్వర్యములో దహనం చేశారు..మాలమహానాడు నాయకులు పెరుమాళ్ల ప్రమోద్ కుమార్, బొల్లు సైదులు మాట్లాడుతూ...మానవ హక్కుల కోసం సాగిన ఒక చారిత్రాత్మక ధిక్కారస్వరం ,చెరువు నీటిని అంటరాని వారు తాగే హక్కు కోసం అంబేద్కర్ సత్యాగ్రహం చేశారన్నారు.మనుషులు తాగే నీటిని జంతువులు తాగొచ్చు కానీ తోటి మనుషులు తాగితే అపవిత్రం అవుతుందనే అవమానియా ఆలోచన వెనుక మూలాలను అంబేద్కర్ అన్వేషించారనీ గుర్తుకు తెచ్చారు.ఆ వివక్షకు మూలమే మనుస్మృతి అని గుర్తించారు మనుస్మృతిలోని అవమానియా సూత్రాలు ఎలా అడ్డుపడుతున్నాయో ప్రజలకు ఆనాడు వివరించారు.మనుస్మృతి భారత రాజ్యాంగ రచనకు పునాది



అని చెప్పవచ్చు. ఇది ఒక చారిత్రక ఘట్టం కాదు నిరంతర ప్రక్రియ అన్నారు. బొల్లు సైదులు,బెల్లం శివయ్య, బొల్లు రామలింగయ్య, వడ్డేపల్లి దుర్గా ప్రసాద్, బొల్లు పరమేష్, బసనగర రాములు, పెరుమాళ్ళ శ్రీరామ్ కుమార్,,ముచ్చపోతుల భరత్, బేరే అశోక్,గాలి జీవన్, సైదులు గ్రామస్థులు పాల్గొన్నారు...

# ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

- వాజ్‌పేయి జీవితం భావితరాలకు ఆదర్శం
- నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల:** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి వేడుకలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి మాట్లాడుతూ అటల్ చూపిన బాటలో, మోడీజీ నేతృత్వాన ప్రజాపాలన , దేశ రక్షణ, సాంకేతిక సాంస్కృతిక అభివృద్ధి మరియు తదితర అంశాల్లో మన దేశం దూసుకుపోతున్నదని, వీరి మార్గంలో మేము కూడా ప్రజా సంక్షేమం, సుపరిపాలన కొరకు పాటుపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాల



వెంకటేశ్వర్లు , జిల్లా ట్రెజరర్ తాళ్ల నరేందర్ రెడ్డి , జిల్లా నాయకులు పార్తన బోయిన విజయ్ కుమార్ , సంకలమద్ది సత్యనారాయణరెడ్డి , పట్టణ ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి , సీనియర్ నాయకులు బైరెడ్డి బక్కిరెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , ఎడవల్లి సైదిరెడ్డి , చింతలచెరువు సతీష్, దేవిరెడ్డి నాగిరెడ్డి , బుస్స విమల తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో భారతీయ విజ్ఞాన సమ్మేళనం 2025

- మహాదేవపూర్ ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆహ్వానం

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో డిసెంబర్ చివరి వారంలో జరిగే భారతీయ విజ్ఞాన పరంపర సమాజంలోకి తీసుకొని వెళ్లాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న 'భారతీయ విజ్ఞాన సమ్మేళనం 2025' కార్యక్రమంలో పాల్గొనేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రభుత్వ బాలుర పాఠశాల సైన్స్ టీచర్ ప్రభాకర్ రెడ్డి మరియూ బాలికల పాఠశాల సైన్స్ టీచర్ మద్క మధు ఆహ్వానించబడ్డారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాధికారి ఎం. రాజేందర్ అనుమతితో భారతీయ విజ్ఞాన సమ్మేళనం-2025 లో పాల్గొని బయోడైవర్సిటీ కన్సర్వేషన్ (జీవ వైవిధ్యం-సంరక్షణ) అనే అంశంపై ప్రభాకర్ రెడ్డి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇవ్వనున్నారు. అదేవిధంగా మద్క మధు ఐబ్రోకోడింగ్ ఉపయోగాలు అనే అంశంపై తణ్మయి మరియు స్నిగ్ధ అనే విద్యార్థులతో కలిసి పోస్టర్ ప్రెసెంటేషన్ చేయనున్నారు. మన జిల్లా





తరుపున మన మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఆహ్వానించబడడం గర్వించదగ్గ విషయమని మండల విద్యాధికారి ప్రకాష్ బాబు అన్నారు. మరియూ మహాదేవపూర్ ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి మరియు సహచర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసారు.

మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ అయ్యప్ప సేవ సమితి ప్రాంగణంలో గురుస్వామి వంగేటి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించిన టీపీసీసీ సెక్రటరీ ఎలిమేటి అమరేందర్ రెడ్డి– **(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**



# చిన్నారి గుండె ఆపరేషన్ కి ఉప్పల రూ.25వేలు ఆర్థిక సాయం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గుండె సమస్యతో బాధపడుంతున్న ఆంజనేయులు గౌడ్ కుమారుడు 11 నెలల అబ్బాయి గుండె ఆపరేషన్‌కి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.25వేలు ఆర్థిక సహాయం అందజేశారు గురువారం హైదరాబాదులోని తన కార్యాలయంలో చిన్నారి తండ్రి ఆంజనేయులుకు చెక్కును అందజేశారు. మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ బీఆరెస్ పార్టీ తలకొండపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాములు, శ్రీను, నరేష్ గౌడ్, వెంకటయ్య, శ్రీను, లక్ష్మయ్య, మహేష్, యాదయ్య తదితరులు ఉన్నారు.

# బెగులూరు 'గోదావరి రహదారి'కి నిధులు మంజూరు

- మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగులూరు గ్రామానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు. బెగులూరు రైతులు ఎన్నో సంవత్సరాల పాటు గోదావరి రహదారి మీదుగా పని నిమిత్తం ఈ రహదారి గుండానే ప్రయాణం సాగిస్తూ వుంటారు. ఈ క్రమంలో ఈ రహదారి వెంట పోవాలి అంటే ఇబ్బందులు పడేవారు వర్షాకాలం వస్తే చాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు ప్రయాణం సాగించేవారు. ఈ సందర్భంగా బెగులూరు గ్రామస్థులకి గోదావరి రహదారి కల కొద్ది రోజులలో నెరవేరనుంది బెగులూరు ఎల్ అండ్ టి రోడ్డు నుండి గోదావరి హనుమాన్ టెంపుల్ వరకు రెండు కోట్ల యాభై లక్షల రూపాయిలతో బిటి రోడ్డు మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్రమంలో గురువారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్కా%శీ% అశోక్ మరియు గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య ఉప సర్పంచ్ సదానంద చారి ఆధ్వర్యంలో మంత్రి వర్యులు దుద్దిల్లా శ్రీధర్ బాబు చిత్ర పటానికి పాలాభిషేక%శీ% చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియూ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో సర్పంచ్ రమాదేవి నరసింహ గౌడ్

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలోని కమ్మగూడెం చర్చ్ లో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ



గౌడ్, లు క్రిస్మస్ వేడుకలో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు..దేవుని కృపతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.చర్చ్ ఫాదర్,గ్రామస్థులు పాల్గొన్నారు.

# కల్వరి టెంపుల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..





**మియాపూర్ క్రైమ్ మిర్రర్:** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మియాపూర్ లోని కల్వరి టెంపుల్ లో క్రైస్తవ సోదర సోదరమణులు వేలాది భక్తులు ఉదయం నుండి ప్రార్థనలతో చర్చ్ వద్ద కి పోటెత్తారు. ప్రతీ సంవత్సరము లాగే ఈ సంవత్సరము కూడా ఆ యేసు క్రీస్తును ఆశీర్వాదం అందరిపై ఉండాలని అందరు బాగుండాలని భక్తులు ప్రార్ధనలు చేశారు. ప్రతీ ఒక్కరూ మానవత్వ విలువలు కలిగి క్షమా, దయ, ఇతరుల కి సహాయం చేసే గుణం ఉండాలని, లోక రక్షకుడు ఐన యేసు ప్రభువు జన్మ దినాన్ని పురస్కరించుకుని దైవ జనులు సతీష్ కుమార్ వారి ప్రార్ధన సందేశాలతో భక్తులను ఆకట్టుకున్నారు క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు అని తెలిపారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండడం కల్వరి టెంపుల్ సేవకులతో పాటు గా పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ ను కంట్రోల్ చేసి భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూశారు.

# ఘనంగా వాజ్ పేయిా జయంతి వేడుకలు

**చౌటుప్పల్. డిసెంబర్ 25. క్రైమ్ మిర్రర్ :** దివంగత నేత, మాజీ ప్రధాని వాజ్పేయి101 వ జయంతి వేడుకలను చౌటుప్పల్, కొయ్యలగూడెం గ్రామాల లో ఘనంగా నిర్వహించారు. భాజపా మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ ఆధ్వర్యంలో పలువురు నేతలు వాజ్పేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నేటి తరానికి ఆయన ఆదర్శం అని కొనియాడారు. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి దేశాభివృద్ధికి పాటుపడ్డారని గుర్తు చేశారు. అనంతరం ప్రముఖ న్యాయవాది బాల్యం వెంకటా చలంను ఘనంగా సన్మానించి న్యాయవాద వృత్తిలో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ ,జిల్లా ఉపాధ్యక్షులు శగా చంద్ర శేఖర్ రెడ్డి,గుజ్జుల సురేందర్ రెడ్డి,ఉడుగు వెంకటేశం గౌడ్,యాస అశోక్ రెడ్డి,వనం ధనంజయ్య,కాసుల వెంకటేశం,కట్ట కృష్ణ,గుర్రం రవీందర్,గోషిక పూరషోత్తం,కొయ్యడి స్వామి గౌడ్,ఆల్మసిపేట గౌతమ్,పిశక్కా సంజీవ, అవిరిని ధనంజయ్య,నల్ల అంజయ్య,కొండూరు, దుర్గయ్య,భూత్ అధ్యక్షులు నామనీ నరేష్ , సీనియర్ నాయకులు కర్నాటి విటల్,గడ్డం విశ్వనాథం బాబు,పొట్ట బత్తిని బాల రత్నం, మిర్యాల చంద్రమౌళి,గుర్రం శ్రీనివాస్,వర్కాల రఘురాం,గంజి శేఖర్, అవిరేని పుండరీకం, అల్మాస్ పేట గౌతం,చిలువేరు అనిల్, బొమ్మ శివ,వర్కాల సాయి,సంగెం కుమార్,పులిపాటి గణేష్, ఇప్ప తుకారం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక గ్రామంలో సామూహిక 'మహాపడి పూజ మహోత్సవం'

- వందలాదిగా తరలివచ్చిన అయ్యప్ప మాలధారణ భక్తులు
- శరంగోషాతో మార్మోగిన ఆలయ ప్రాంగణం
- పూజలో పాల్గొన్న నూతన సర్పంచ్ గుజ్జుల లావణ్య శంకర్



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామంలోని అమరేశ్వర ఆలయంలో గ్రామ సర్పంచ్ గుజ్జుల లావణ్య -శంకర్ దంపతుల ఆధ్వర్యంలో గురుస్వాములు లింగంపల్లి మాధవరావు, మేడిపల్లి వెంకట స్వామి ఆశీస్సులతో పురోహితులు నాగరాజు శర్మ (కాటారం..) మంత్రచ్చారణలతో గ్రామస్తుల సహకారంతో అయ్యప్ప మాలధారణ భక్తులు 'సామూహిక అయ్యప్ప స్వామి మహా పడిపూజ' మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి నామస్మరణతో గీతాలనాలపించారు. ఈ 'మహా పడిపూజ' కార్యక్రమంలో అయ్యప్ప స్వామికి జలాభిషేకం, పంచామృతాభిషేకం వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అయ్యప్ప నామ స్మరణ మధ్య ఈ మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. మహా పడిపూజ కార్యక్రమానికి అంబట్ పల్లి గ్రామంలోని భక్తులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు తరలివచ్చారు. మహా పడిపూజను పురస్కరించుకొని అంబట్ పల్లి భజన బృందం పాడిన అయ్యప్ప స్వామి గీతాలు స్వాములను అలరింపజేశాయి, పడిపూజా అనంతరం అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా అంబట్ పల్లి మాలధారణ భక్తులు మాట్లాడుతూ.. తన ఆహ్వానాన్ని మన్నించి వచ్చి 'మహా పడి పూజ' కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అయ్యప్ప భక్తులందరికీ మరియూ స్వామివారి గీతాలతో భక్తి పారవశ్యంలో ముంచిన గాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ ప్రధాని వాజ్పేయి... నేటి తరానికి ఆదర్శం

- భాజపా చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్

**చౌటుప్పల్.డిసెంబర్ 25. క్రైమ్ మిర్రర్ :** మాజీ ప్రధాని వాజ్పేయి నేటి యువతరానికి ఆదర్శమని భాజపా మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ అన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాలు భాజపా పార్టీ ఆఫీసు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భాజాప నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ మాట్లాడుతూ... అటల్ బిహారి వాజ్పేయి ఎన్నో సంస్కరణలు దేశానికి అందించి గొప్ప రాజనీతి యోగ్యత చాటుకున్నారన్నారు. దేశానికి ఆయన ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చి దేశాభివృద్ధికి పాటుపడ్డారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పనా యాదవ్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, చౌటుప్పల మండల కమిటీ ఉపాధ్యక్షులు



పర్నే శ్రీను రెడ్డి,మున్సిపల్ మాజీ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య యాదవ్, తూర్పునూరి నరసింహ గౌడ్, 29వ,బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి,30వ బూత్ అధ్యక్షులు బత్తుల మహేష్ గౌడ్,ఎర్రగోని సత్యనారాయణ,వెంకట్ రెడ్డి,బొడ్డు మల్లేశం, యాదయ్య,ముత్తయ్య, కొంతం స్వామి,నన్నూరి కార్తీక్ రెడ్డి,కళ్యాణ్ రెడ్డి, పర్నే శివారెడ్డి,పర్నే భరత్ రెడ్డి,బాతరాజు లింగస్వామి,బి.గణేష్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో తిర్మలాపూర్ రైతు సహకార సంఘం: వార్డు సభ్యులుగా గెలిచిన సభ్యులకు ఘన సన్మానం...!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్) :** గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తిర్మలాపూర్ రైతు పరస్పర సహకార సంఘం (%ూాజూ%) మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది. ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్/వార్డు ఎన్నికల్లో ఈ సంఘానికి చెందిన ఆరుగురు సభ్యులు వార్డు సభ్యులుగా ఘన విజయం సాధించడంతో సంఘం లో వేడుకలు మిన్నంటాయి.?ఈ సందర్భంగా విజేతలైన ఆరుగురు సభ్యులను సంఘం తరపున శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజా సేవలో రైతులు. సన్మాన కార్యక్రమంలో సంఘం చైర్మన్ గాదే హనుమండ్లు మాట్లాడుతూ, సహకార సంఘం సభ్యులు రాజకీయాల్లోకి రావడం, ప్రజా మద్దతుతో గెలవడం సంతోషకరమని అన్నారు. రైతు సమస్యలతో పాటు గ్రామాభివృద్ధిలో వీరు కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. మాజీ సర్పంచ్ ఎరవేణి రమేష్ మాట్లాడుతూ, గెలిచిన సభ్యులు రైతుల పక్షాన నిలబడి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని కోరారు, సంఘం సభ్యుల విజయం తమ సంఘానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు.?ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు రైతులు, సంఘం ప్రతినిధులు పాల్గొని నూతన వార్డు సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు.



## పనితీరు నచ్చి కాంగ్రెస్ లో చేరికలు

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ప్రజాపాలన పనితీరు నచ్చి నూతన వార్డు మెంబర్లు స్వచ్ఛందంగా కాంగ్రెస్ లో చేరుతున్నారని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు దంతూరి పరమేష్ గౌడ్ నూతనంగా ఎన్నుకోబడిన బిజెపి వార్డు మెంబర్లు దంతూరి జ్యోతి పరమేష్,కోనపురి అనురాధ లింగస్వామి,ఎమ్మెల్యే కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బాలగోని నరసింహ గౌడ్ రాపోలు మల్లేశం రాపోలు మంజుల సునీల్ ప్రముఖ పారిశ్రామికవేత బాలగోని లక్ష్మీనారాయణ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు సుదర్శన్ ఫాలోజు రాజయ్య గోద అచ్చయ్య గౌడ్ దేవరపల్లి భూపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాటం గణేష్ గౌడ్ దాసరి శ్రీనివాస్ పులగం అంజిరెడ్డి రాపోలు ఎల్లయ్య దంతూరి దుర్గయ్య గౌడ్ దంతూరి మల్లయ్య గౌడ్ రాపోలు విష్ణువర్ధన్ రాపోలు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వెలువర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూచిమల్ల సుధాకర్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో వెలువర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూచిమల్ల సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో కులాలకు, మతాలకు అతీతంగా గ్రామ యువత, పెద్దల ఆధ్వర్యంలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో వెల్వర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూచిమల్ల సుధాకర్ ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ గ్రౌండ్ అభివృద్ధి, యువత కోసం గ్రంథాలయం, క్రీడాకారుల కోసం భవనం ఏర్పాటు చేసే విధంగా గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లను, పెద్దలను, యువతని అందరిని కలుపుకొని ముందుకు పోతానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఉక్కుర్తి లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ యాదవ్, ఉప సర్పంచ్ బూడిద నాగరాజు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్కూరి రాములు, యూత్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిళ్ల యాదగిరి, మల్లం నరేష్, నాగిల్ల రాము, ఉపాధ్యక్షులు ఎండి పాషా, చెవ్వ పవన్, సూరబోయిన దయాకర్, ప్రధాన కార్యదర్శిలు బోదాసు రాజు, బుంగమట్ల కృష్ణ, కూచిమల్ల నాగేష్, కార్యదర్శి బద్దుల ప్రశాంత్, కోశాధికారి మల్లం సాయి, శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు గంజి అశోక్, కాసుల పెద్దులు కడవెరి యాదగిరి, గ్రామ పెద్దలు,యూత్ అసోసియేషన్ సభ్యులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురిలో కలకలం శ్రీ అక్కపెల్లి రాజారాజేశ్వర స్వామి ఆలయంలో దొంగతనం...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** రెండు కిలోల వెండి పానపట్ట, ముఖకవచం అపహరణ రంగంలోకి దిగిన డి.ఎస్.పి. మరియు ఫింగర్ ప్రింట్స్ టీమ్ ధర్మపురి శివారులోని కమలాపూర్ రోడ్డులో గల శ్రీ అక్కపెల్లి రాజారాజేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం అర్ధరాత్రి భారీ దొంగతనం జరిగింది. గుర్తు తెలియని దుండగులు ఆలయంలోకి ప్రవేశించి స్వామివారి వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లడం స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది.?దేవస్థానంలో స్వామివారి లింగానికి అలంకరించిన సుమారు 2 కిలోల బరువు గల వెండి పానపట్ట, అలాగే అమ్మవారికి అలంకరించిన 8 గ్రాముల వెండి ముఖ కవచాన్ని దొంగలు అపహరించారు. మొత్తం 2 కిలోల 8 గ్రాముల వెండి ఆభరణాలను దుండగులు ఎత్తుకెళ్లినట్లు ప్రాథమిక సమాచారం. గురువారం ఉదయం ఆలయానికి వచ్చిన అర్చకులు, సిబ్బంది దొంగతనం జరిగిన విషయాన్ని గుర్తించి అధికారులకు సమాచారం అందించారు.

?రంగంలోకి దిగిన పోలీస్ యంత్రాంగం.?విషయం తెలిసిన వెంటనే జగిత్యాల డి.ఎస్.పి. రఘుచందర్, ధర్మపురి సి.ఐ. రాం నర్సింహ రెడ్డి, మరియు ఎస్.ఐ. మహేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. క్లూస్ టీమ్ మరియు ఫింగర్ ప్రింట్స్ నిపుణులు ఆలయంలోని ఆధారాలను సేకరించారు. దొంగలు ఏ మార్గం ద్వారా లోపలికి వచ్చారు? సీసీ కెమెరాల



ఫుటేజీలు తదితర కోణాల్లో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.?ఈ ఘటనపై శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఇన్‌ఛార్జి ఈ.ఓ. ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని అధికారులు ధీమా వ్యక్తం చేశారు. పవిత్రమైన పుణ్యక్షేత్రంలో ఇలాంటి ఘటన జరగడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయాలకు అనుగుణంగా మోడీ పాలన

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయాలైన సుపరిపాలన, సమగ్ర అభివృద్ధి, స్వయం సమృద్ధి, జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా నరేంద్ర మోడీ పాలన సాగిస్తున్నారని తెలిపిన రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి. మీర్ పేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ఆద్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి విచ్చేసి మీర్పేట్ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహ రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని భారతరత్న అటల్ బీహార్ వాజ్పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా మీర్పేట్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు మీర్పేట్ బిజెపి శాఖను అభినందిస్తూ గౌరవ మాజీ ప్రధాని వాజ్పేయి సేవలను స్మరించుకుని వారి హయాంలో దేశానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ సడక్ యోజన, ఆపరేషన్ బ్లాక్ బోర్డ్, స్వచ్ఛ జెల్, పనికి ఆహార పథకం, టెలిఫోన్ విప్లవం, స్వర్ణ చతుర్భుజి హైవే ప్రోగ్రాం, ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలిండర్ కనెక్షన్,



నిరుపేద నిర్మూలనకు ఎన్నో చేశాడని వాజ్ పేయి ఆశయాలను మన ప్రధాని నరేంద్ర మోడీ వారి కనుకూలంగా పనిచేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి కళ్లెం రాజేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, మాజీ కార్పొరేటర్లు భీమరాజు, కీసర హరినాథ్ రెడ్డి, జిల్లెల్ల ప్రభాకర్ రెడ్డి, గాజుల మధు, యాదగిరి యాదవ్ బెల్లంకొండ నాగరాజు, విక్కీ సాగర్ దేవేందర్, చిల్లంపల్లి రాజశేఖర్, గోలి శ్రీనివాస్ రెడ్డి, చెన్నారెడ్డి సురేష్, ప్రదీప్ ప్రమోద్, రాఘవేందర్ గౌడ్, భాస్కర్ కోట్ల గోపాల్, సంపట్ల అనిల్ బీజేపీ రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్వీ సుబ్బారావు కి ఘన సన్మానం

**సమష్టి కృషితో గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం....ఎన్వీ సుబ్బారావు**

**క్రైమ్ మిర్రర్:** పాలకీడు కాంగ్రెస్ పాలకీడు మండల పార్టీ అధ్యక్షుడు ఎన్వీ సుబ్బారావు ను గురువారం మండలంలో విజయం సాధించిన సర్పంచులు ,ఉప సర్పంచులు ,వార్డ్ సభ్యులు కలసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని,జాన్ పహాడ్ దర్గా ఉర్స్ ఉత్సవాలకు మంత్రి ఉత్తమ్ వచ్చినప్పుడు ఎంతో ఉత్సాహంగా స్వాగతం చెప్పే బాధ్యత అందరూ తీసుకోవాలని కల్మెట్ తండ లో రామాలయ నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేస్తానని అన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు ఎవరైతే ఉన్నారో ఆ కార్యకర్తలను జాగ్రత్తగా కాపాడుకోవాలని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలలో ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి వారికి పథకాలు అందేలా చూడాలని రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాలని, నాకు ఇంత గౌరవం ఇచ్చిన నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాని అన్నారు.ఈ సందర్భంగా నూతన పాలక వర్గాలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోమటికుంట, చెర్వుతండా,జానపహాడ్,జానపహాడ్ దర్గా కల్మెట్ తండా, శూన్యపహాడ్ గ్రామాల సర్పంచ్ లు,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ సైదా నాయక్ , మహిళా కాంగ్రెస్ జ్యోతి, బీసీ సెల్ నాగయ్య, శ్రీకాంత్, శేషు, ఎస్ కె బాలసైదా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పాయ్ జన్మదిన వేడుకలు

**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్ జన్మదిన వేడుకలు భాజపా నాయకులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. వాజ్‌పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భాజపా నియోజకవర్గ కన్వీనర్ కాప రవి కుమార్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పాయ్ మంచి పాలన, ప్రజాస్వామ్య విలువలు గల నాయకులు అని కొనియాడారు. దేశాభివృద్ధిలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, నేటి యువత ఆయన ఆదర్శాలను అనుసరించాలని వారు పిలుపునిచ్చారు. వాజ్‌పాయ్ కవిత్వం, రాజకీయ జీవితం దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మద్ది సంజీవరెడ్డి జిల్లా కౌన్సిల్ నెంబర్ మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి వెంకన్న,వార్డు మెంబర్ బండపల్లి సురేందర్ గౌడ్ ,బూడిద మురళి గౌడిచర్ల లింగన్న సూరారపు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో వడ్రంగి దుకాణం దగ్ధంలి సర్పంచ్ పరిశీలన.. పరామర్శ



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రానికి చెందిన చొల్లేటి ప్రవీణ్ చారి వడ్రంగి దుకాణం రాత్రి షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమయింది.. విషయం తెలుసుకున్న సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పరిశీలించి,పరామర్శించారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్, హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి కార్యక్రమాల గురించి ఇరువురూ చర్చించారు.

# హలో కామ్రేడ్ చలో ఖమ్మం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వలిగొండ మండల కౌన్సిల్ సమావేశం పోలేపాక యాదయ్య అధ్యక్షన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ యానాల దామోదర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు భారత్ గడ్డ పై సిపిఐ భారత్ కమ్యూనిస్ట్ పార్టీ (100)వంద సంవత్సరంములు నిండి (101) నూట ఒక్కటివ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భము జనవరి 18 న ఖమ్మం నడిబొడ్డున జరుగు శత జయంతి ఉత్సవాల ముగింపు సభకు మన పార్టీ సభ్యులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1925 డిసెంబర్ 26 న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని గర్జించి బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కోసం రాజీలేని పోరాటాలు జరిపింది. ఆనాడు నిషేధం విధించింది కాన్పూర్ మిరట్ పెషధర్ కేసులు పెట్టి నాయకులను జైళ్ళులలో నిర్బంధించారు, అయినప్పటికీ అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరిచి ప్రజా సంఘాలను నిర్మించి దేశ విముక్తి కొరకు పోరాటం చేసింది. తదనంతరము భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి,నిజాంను గద్దె దించటానికి జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో 4500



మంది అమరులైన అదరక బెదరక పోరాటం చేసి నిజం నవాబును ప్రారదోలి 10 లక్షల భూమిని పంచి,3000 గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది గరీబ్ హటావో అని చెప్పిబ్యాంకులను చేసిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐది,అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సరిగంజి వీరస్వామి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎలగందుల అంజయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మండల కార్యవర్గ సభ్యులు పుల్ పాల్పుల మల్లేశం సలిబద్రి రవీందర్ నరిగె యాదయ్య సుద్దాల సాయికుమార్ బుడిగె సుదర్శన్ కట్ల యాదగిరి మారోజు నరసింహచారి సలిగంజి కృష్ణ కుమార్ యాస జనార్ధన్ రెడ్డి సోప్పరి వెంకటేశం కోయగురి మల్లయ్య పోసినబోయిన బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు మార్గంలో అందరూ నడవాలి

**సర్పంచ్ సంతోష్ యాదవ్..**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని, మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలోని, కల్వరి ప్రేమ చర్చ్ లో నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకలకు, యరగండ్లపల్లి గ్రామ సర్పంచ్, సంతోష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు సర్పంచ్ సంతోష్ ను ఘనంగా సన్మానించారు. క్రైస్తవ సోదరులకు, సంతోష్ యాదవ్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్రైస్తవ సోదరులు సర్పంచ్ ను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా యరగండ్లపల్లి సర్పంచ్ సంతోష్ యాదవ్ మాట్లాడుతూ, కులమతాలకు అతీతంగా, ఘనంగా చేసుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని, చేసుకునే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని



అన్నారు. క్రీస్తు ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని ఆయన కోరుకున్నారు.. ఏసుక్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలని, సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలని, ఆ దేవదేవుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగన్, వార్డ్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ కొలుకుల జగన్ జన్మదిన వేడుకలు...





**హాజరైన ఎమ్మెల్యే కె.పి వివేకానంద గౌడ్, పలువురు ప్రజా ప్రతినిధులు , నాయకులు...**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం , జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ జన్మదిన వేడుకలు గురువారం డివిజన్ పరిధిలోని ఆయన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎమ్మెల్యే కే వివేకానంద, కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, రావుల శేషగిరి, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, మాజీ కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ, వైశ్య సంఘం నాయకులు తేరాల శ్రీనివాస్ గుప్తా, రేగూరి ప్రవీణ్ కుమార్ గుప్తా, ఉప్పల రమేష్ గుప్తా, సీనియర్ పాత్రికేయులు గడ్డమీది బాలరాజు, శ్రీనివాస్ , శేషారెడ్డి, నరేందర్ రాజు, శ్రీరామరాజు, వెంకటేష్, రాజు, శ్రీనివాస్ రెడ్డి, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, పలు బస్తీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, పలు కుల సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్పొరేటర్ కొలుకుల జగన్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ కొలుకుల జగన్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మనసారా కోరుకుంటున్నారు తెలిపారు. ప్రజల మధ్య ఉండే నాయకులకు ఎప్పటికీ మంచి భవిష్యత్తు ఉంటుందని, జగన్ ప్రజా నాయకుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు-జర్నలిజం విద్యార్థుల క్షేత్ర పరిశీలన



**కూకట్ పల్లి, డిసెంబర్ 25 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థినీ, విద్యార్థులు క్షేత్రస్థాయి పరిశీలనలో పాల్గొని నివేదికలను అధ్యాపకుల ముందు ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు విడతలుగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా విద్యార్థులు వివిధ గ్రామాలను ఎంచుకున్నారు. ముప్పైకి పైగా గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల క్షేత్ర పరిశీలనలో భాగంగా ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న జర్నలిజం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎన్నిక, బలపలిచిన పార్టీల మద్దతు, అభ్యర్థుల బలాలు, బలహీనతలు. అభ్యర్థుల గెలుపోటములకు సహకరించిన వివిధ కారణాలు, ఏకగ్రీవమైన విధానం, ప్రచార తీరు, సరళి, ప్రచార సాధనాలు, ప్రలోభాలు హామీలు, ఓటర్ల తీరుతెన్నులతోపాటు వివిధ అంశాలను విద్యార్థులు పరిశీలించారు. అలాగే గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించిన విద్యార్థులు డిసెంబర్ 24న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ, బాచుపల్లి లో క్షేత్ర పరిశీలన ద్వారా తాము నమోదు చేసిన అంశాలను అధ్యాపకుల ముందు ప్రదర్శించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులను డాక్టర్ షేక్ హసీనా, ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులను డాక్టర్ షేక్ షమీర్ ప్రాక్టికల్స్ ఇంచార్జ్ గోపాల్ పర్యవేక్షించారు. వివిధ గ్రామాల్లో క్షేత్ర ప్రదర్శనకు వెళ్ళిన విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా తమ నివేదికలను అధ్యాపకులు తోటి విద్యార్థినీ, విద్యార్థులు మధ్య ప్రదర్శించటం గొప్ప అనుభూతులు పంచిందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన అనేక రకాల అనుభూతులను అనుభవాలను, మిగిల్చిందంతో పాటు రిపోర్టును తయారు చేయడంలో క్లాస్ రూమ్ లో నేర్చుకున్న, కమ్యూనికేషన్ రిపోర్టింగ్ పాఠాలు విషయసేకరణకు తోడ్పడటంతో పాటు ఎడిటింగ్ పాఠాలు రిపోర్టు తయారు చేయడానికి ఉపయోగపడ్డాయని విద్యార్థినీ, విద్యార్థులు తెలియజేశారు. జర్నలిజం క్లాస్ రూమ్ పాఠాలతో పాటు ఇటువంటి క్షేత్రస్థాయి పరిశీలనలు జర్నలిజం విద్యార్థినీ, విద్యార్థులకు నైపుణ్యాలను మెరుగుపరచడంతో పాటు నైపుణ్యం కలిగిన రిపోర్టర్లను, ఎడిటర్లను వెలుగులోకి తెస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి అవకాశాన్ని కలిగించిన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య డాక్టర్ వెల్దండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ ఆచార్య డాక్టర్ కోట్ల హనుమంతరావు, హెచ్ ఓ డి ఆచార్య డాక్టర్ పద్మప్రియలకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ జర్నలిజం విభాగం విద్యార్థిని, విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రపంచానికి ప్రేమ, శాంతి సందేశాన్ని బోధించిన క్రీస్తు మార్గము అందరికీ అనుసరణీయము

- ప్రేమతత్వంతో విశ్వమానవాళి ప్రజల జీవితాలలో వెలుగులు పంచిన కరుణామయుడు యేసుక్రీస్తు
- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం





**కూకట్ పల్లి, డిసెంబర్ 25 (క్రైమ్ మిర్రర్) :** లోకరక్షకుడు యేసుక్రీస్తు పుట్టినరోజు పురస్కరించుకొని బాలానగర్ లోని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం పాస్టర్ చిన్న రాజు, స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర, సోదరిమనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. బేగంపేట్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్సీ టోచర్ నివాసానికి వెళ్లి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పరమ పవిత్రమైన యేసు క్రీస్తు ఈ భూమిపై అవతరించిన రోజు క్రిస్మస్ అని, సాటి మనిషి పట్ల ప్రేమ, దయ కలిగి నిస్వార్థంగా సేవ చేయడం, మనకు కీడు చేసిన వారిని క్షమించే మహోన్నత గుణం ఆయన జీవితం నుండి మనం నేర్చుకోవాల్సిన సత్యాలు అని అన్నారు. యేసు క్రీస్తు ఆశీస్సులు అందరిపైనా ఉంటూ ప్రపంచ శాంతి దూత అయినా జీసస్ విశ్వ మానవాళికి శ్రేయస్సుకు కృషి చేస్తారన్నారు. భారతదేశం భిన్న మతాల, కులాల, సమూహమని మన ఆచారాలను గౌరవిస్తూ, ఇతరుల ఆచారాలను గౌరవించడం మానవత్వమని అందరం కలిసి మెలిసి జీవించాలని ఒకరి కష్ట సుఖాలలో మరొకరు పాలుపంచుకోవాలని ప్రేమను పంచమని ఏసుక్రీస్తు మానవాళికి బోధించారని బైబిల్ ప్రపంచానికి శాంతి సందేశం అందిస్తుందన్నారు. సర్వమత ఐక్యతతో అందరం కలిసి మెలసి ముందుకు సాగాలని, మతసామరస్యమే మన బలం అన్నారు. క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం, నేటికీ అందరికీ ఆచరణీయమన్నారు. అన్ని మతాల ఐక్యత, సామాజిక సౌహార్దాన్నిపెంపొందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజలందరి శ్రేయస్సు, సమాన అభివృద్ధే మా ప్రజా ప్రభుత్వ నిరంతర సంకల్పం అన్నారు. క్రీస్తు చూపిన శాంతి మార్గంలో పయనిస్తూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆనందం, ఆరోగ్యం, సుఖశాంతులతో వర్ధిల్లి, ఈ క్రిస్మస్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్, బేగంపేట్ రమేష్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మాట్టే ప్రసన్న కుమార్, హేమంత్, మహేందర్, శేఖర్ గజానంద్, అరుణ్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, బాల, యువ నాయకులు భరత్, జెల్ల శివ, పర్వేజ్, భరత్ వంశీ, చంద్రకళ, క్రైస్తవ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘాలు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సేవా కార్యక్రమాలు కొనసాగించాలి



**కూకట్ పల్లి, డిసెంబర్ 25 (క్రైమ్ మిర్రర్) :** కుల సంఘాలు ఏవైనా ప్రజా ప్రయోజనాలను సేవా కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని కొనసాగాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు పిలుపునిచ్చారు. ఆయన గురువారం టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తో కలిసి తెలంగాణ కమ్మ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏ జాతిలో పుట్టిన వారైనా ఆ జాతి మూలపురుషులను ఆదర్శంగా తీసుకుని ఆ జాతికి గౌరవ ప్రతిష్టలు పెంపొందించేలా ఎదగాలన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ కమ్మ సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్రంలో పలు సేవ కార్యక్రమాలు కొనసాగిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. ఎవరికి ఏ సహాయం అవసరమైన సమాఖ్య ద్వారా అందజేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు బొడ్డు రవి, ఉపాధ్యక్షుడు కలగర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ కోశాధికారి, రత్నాకర్, బిక్కసాని నాగేశ్వరరావు, అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ప్రజలకు వైద్యం తో పాటు వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

- ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలిబికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (క్రైమ్ మిర్రర్) :** ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కిషోర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ గండి మైసమ్మ 294 సర్కిల్ సాయి పూజ కాలనీలో బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 16వ ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ అధ్యక్షులు కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యంతో పాటు బస్తీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడమే నా లక్ష్యం అని, త్వరలో బస్తి బాట పేరుతో నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు బస్తీలు పర్యటించడం జరుగుతుందని అన్నారు. ఆరోగ్యంతో పాటు అభివృద్ధి కూడా ముఖ్యమని తెలియజేశారు. బికేఆర్ ఫౌండేషన్ కు సహకరిస్తున్న హాస్పటల్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కావలి గణేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఫాతిమా, భాస్కర్, కాసిం భాయ్, మూసిం భాయి, గజేంద్ర, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి 101 వ జయంతి

## బిజెపి సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లని సన్మానించిన బిజెపి నాయకులు



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 25(క్రైమ్ మిర్రర్):** భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి 101 వ జయంతి సందర్భంగా సంస్థాన్ నారాయణపురం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జై హింద్ ఫంక్షన్ హాల్లో వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు తదనంతరం ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులుగా, ఉపసర్పంచులుగా, వార్డు సభ్యులుగా గెలుపొందిన భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి సన్మానం చేశారు మండల పరిధిలోని అల్లందేవిచెరువు,చిమిర్యాల గ్రామాలలో సర్పంచులుగా గెలుపొందిన సుర్వి సౌజన్య రాజుగౌడ్, ఉప్పల రమేష్ గౌడ్ లను శాలువాతో సత్కరించడం జరిగింది. అదేవిధంగా ఉపసర్పంచిలుగా గెలుపొందిన గుజ్జ గ్రామ ఉపసర్పంచ్ ఎలిజాల శీను, పుట్టపాక గ్రామ ఉపసర్పంచ్ బండమీది కిరణ్, సర్వేలు గ్రామ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్ గౌడ్, వావిళ్ళపల్లి గ్రామ ఉపసర్పంచ్ మెరుగు సైదులు ముదిరాజ్ ను సత్కరించడం జరిగింది అదేవిధంగా మండల వ్యాప్తంగా ఎన్నికైనటువంటి 35 మంది వార్డు సభ్యులను దోనూరు వీరారెడ్డి శాలువాలతో సత్కరించడం జరిగింది . తదనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కువ సంఖ్యలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులుగా గెలవడం చాలా సంతోషంగా ఉందని ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని మండల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మండల పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచనబోని దేవేందర్ యాదవ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ జిల్లా నాయకులు దాసోజు వెంకటాచారి భాస్కర నరసింహ గౌడ్ వంగరి రఘు జక్కర్తి బిక్షం నందగిరి జగత్ కుమార్ బూస శీను గడ్డం స్వామి కోడూరు బీరప్ప కొర్ర నరేందర్ నాయక్ కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్ కొర్ర శంకర్ చౌహాన్ సంగిశెట్టి లక్ష్మీనారాయణ ఉప్పుగుల గిరిబాబు గౌడ్ అంతటి శివశంకర్ గౌడ్ సుర్వి నరేష్ గౌడ్ గోధుమగడ్డ భవానిలింగారెడ్డి సుర్వి శేఖర్ గౌడ్, గుండు లింగస్వామి గౌడ్ వివిధ గ్రామాల నుండి వార్డు మెంబర్లుగా గెలిచిన ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం



**చౌటుప్పల్.డిసెంబర్ 25. క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థాన నూతన కమిటీకి ఈనెల 20న నిర్వహించిన ప్రత్యక్ష ఎన్నికల్లో భాగంగా దేవస్థాన కార్యవర్గముచే ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం ఎన్నికల అధికారి బడుగు శ్రీరాములు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ధర్మకర్తల మండలి, శాశ్వత సభ్యుల సమక్షంలో అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెల్లంకి గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ పాల్గొని నూతన దేవస్థానం కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసి వారిని ఘనంగా సన్మానించారు. దేవస్థానం కమిటీ పూర్వ అధ్యక్షులు గోశిక నరసింహ ను దేవస్థాన ధర్మకర్తగా ప్రకటించి ధర్మకర్తల మండలికి ఆహ్వానించారు. నూతన దేవస్థానం కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. దేవాలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన నూతన కమిటీ అధ్యక్షులు బడుగు జయప్రకాష్, ఉపాధ్యక్షులు నోముల రఘునాథ్, గోశిక బాలాజీ లు, ప్రధాన కార్యదర్శి గోశిక బాల నరసింహ, సహాయ కార్యదర్శులు గోలి శ్రీనివాస్, గోశిక చంద్రకళ, కోశాధికారి బడుగు సుజాత, కార్యవర్గ సభ్యులు కర్నాటి జనార్దన్, బడుగు క్రాంతి కుమార్, బాల్యం అనిల్ కుమార్, గుర్రం సంతోష్ కుమార్, దేవస్థాన ధర్మకర్తలు కందగట్ల బిక్షపతి, బడుగు మాణిక్యం, బడుగు లక్ష్మయ్య, చిక్క నరసింహ, గోషిక అంజయ్య, బడుగు శ్రీరాములు,గోశిక విఠలేశ్వర్, గుర్రం వెంకటేశం, గోశిక స్వామి, వనం ధనుంజయ, గుర్రం పాండురంగ, గోశిక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం తోనే సంపూర్ణ ఆరోగ్యం

## ధ్యానం బతికున్నంత వరకు సుభాష్ పత్రీజీ మనతోనే...




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** ధ్యానం తోనే మనిషికి సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని.. ధ్యానం బతికున్నంత వరకు ప్రపంచ ధ్యాన గురువు సుభాష్ పత్రీజీ మనతోనే ఉంటారని పిరమిడ్ ట్రస్ట్‌చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం అన్మాస్పల్లి గ్రామ సమీపంలోని మహేశ్వర మహాపిరమిడ్లో జరుగుతున్న మహిళ ధ్యాన మహా యాగాలు జోరుగా కొనసాగుతున్నాయి. మహేశ్వర పిరమిడ్ లో జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగం 11 రోజుల వేడుకలు భూతల స్వర్గాన్ని తలపిస్తున్నాయి. క్రిస్మస్ సెలవు రోజు కావడంతో, ప్రపంచ నలుమూలల నుంచి ధ్యానులు హాజరై పత్రీజీ శక్తి స్థల్ వద్ద నివాళ్లర్పించారు. ఉ.5 గంటల నుంచి 8 వరకు నిర్వహిస్తున్న ప్రాత'కాల ధ్యానానికి వేల మంది ధ్యానులు హాజరయ్యారు. పత్రీజీ శక్తి స్థల్ ప్రాజెక్టుకు ప్రతి ఒక్కరూ చేయూత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాకారులు, కవులు, ఆధ్యాత్మిక వేత్తలను పిరమిడ్ నిర్వాహకులు సత్కరించారు. ధ్యాన వేదికపై కళాకారుల నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఆధ్యాత్మిక గీతాలు, ధ్యాన గురువుల సందేశాలతో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ఎం గ్లోబల్ ఫౌండర్ పరిమళ పత్రీ, ట్రస్ట్ సభ్యులు మాధవి, తదితరులు పాల్గొన్నారు.



# నట్టల నివారణ మందుతో జీవాలకు ఆరోగ్యం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మేకలు గొర్రెలకు నటల నివారణ మందుతో బలంగా ఎదిగి ఆరోగ్యంగా ఉంటాయని వెంకేపల్లి సర్పంచ్ యిమ్మడి జయ కుమార్, ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. గురువారంవెంకేపల్లి లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు మేకలలో నట్టల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమం లో 2870 జీవాలకు నట్టల మందులు తాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనట్టల మందు తాగించడం వలన జీవాలలో అంతర పరన్నా జీవులు నశించి, వ్యాధి నిరోధక శక్తి పెరిగి, శరీర ధృఢత్వం పెరుగుతుందని, జీర్ణ కోశా వ్యాధులు రాకుండా ఉంటాయని అని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి ఎం రవికుమార్, పశువైద్య సిబ్బంది సాయి గోపాల్, గోపాలమిత్ర సైదులు, ఏఎంసీ డైరెక్టర్ బత్తుల నాగమల్లు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోనుకునూరి సైదులు గౌడ్, పాల్వాయి పరుషారాం, గంగాధరి శ్రీధర్, వార్డ్ మెంబెర్స్,రైతులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ముద్దసాని నరసింహారెడ్డి విగ్రహావిష్కరణ సభను జయప్రదం చేయండి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో మొగిలిపాక గ్రామ మాజీ సర్పంచ్,ప్రజల మనిషి,ముద్దసాని నరసింహారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా మొగిలిపాక గ్రామంలో విగ్రహావిష్కరణ సభ మధ్యాహ్నం 1 గంటల కు జరుగుతుంది దీనికి ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల మండల అధ్యక్షులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విగ్రహావిష్కరణ కార్యక్రమం జయప్రదం చేయాలని మామిడి సత్తిరెడ్డి విగ్రహావిష్కరణ నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షులు తెలిపారు.

# ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి 101 వ జయంతి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి101 వ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం,మరియు బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ సౌజన్యంతో మండలంలోని 10 గ్రామాల్లో గల నిరుపేద విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధం మల్ల ఆనంద్ గౌడ్ హాజరై వారు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి సేవలను కొనియాడారు. ఈ మండలంలో చంద్రశేఖర్ సౌజన్యంతో పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయడం ఎంతో శుభ పరిణామం అని,ఈ మంచి అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ నేను మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి,జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ,అశోక్ రెడ్డి,రాస వెంకట్,రాములు, ఆనందు,శ్రీనివాస్, నరసింహా,రామ నర్సు,మండల నాయకులు పదాధికారులు నాగరాజు,దయాకర్ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు,బూత్ అధ్యక్షులు,వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు,ఉప సర్పంచ్లు,నాయకులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.